ఐడీఎస్‌తో సీఎంఆర్‌టీసీ ఒప్పందం

మేడ్చల్, ఆగస్టు 1 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ వారు ఇన్ఫర్మేషన్ ఆఫ్ డేటా సైన్స్(ఐడీఎస్)తో ఒప్పందం చేసుకున్నారు. గురువారం కళాశాల వేదికగా డైరెక్టర్ రాజిరెడ్డి, ఐడీఎస్ బిజినెస్ హెడ్ సునీల్ సుబ్రహ్మణ్యంతో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ డైరెక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఐడీఎస్‌తో కలిసి అప్లైడ్ బ్లాక్ చైన్ కేంద్రాన్ని కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అభినవ్‌రెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

తైబజార్ వేలంలో పాల్గొన్న మేయర్ శాంతి, కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్, ఆగస్టు 1: వినియోగదారులతో తైబజార్ నిర్వాహకులు మర్యాదగా ప్రవర్తించాలని, మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జవహర్‌నగర్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్, మేయర్ శాంతి అధ్యక్షతన తైబజార్ వేలం నిర్వహించారు. వేలంలో ఇద్దరు కాంట్రాక్టర్లు పాల్గొనగా కొత్తకొండ వేణు రూ. 6.67 లక్షలకు దక్కించుకున్నాడు. వ్యాపారులకు రశీదు అందజేసి చార్జీలు వసూలు చేయాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ప్రభాకర్‌యాదవ్, మేనేజర్ నగేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్స్ లలితాయాదవ్, వేణు, నవీన్, నాయకులు మనోధర్‌రెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ గులాబీ శ్రేణుల ఆందోళనలు
- అంతటా సీఎం దిష్టిబొమ్మల దహనం

మల్కాజిగిరి, ఆగస్టు 1: అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని మల్కాజిగిరి జేఏసీ అధ్యక్షుడు వెంకన్న డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసిస్తూ గురువారం జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మహిళలను కించపరడం తెలంగాణ సంస్కృతి కాదన్నారు. నిండుసభలో మహిళా ప్రజాప్రతినిధుల పట్ల సీఎం అనుచిత వ్యాఖ్యలు చేశారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, వెంటనే సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మీనాఉపేందర్‌రెడ్డి, సునీతారాము యాదవ్, సబితాకిశోర్, శాంతిశ్రీనివాస్‌రెడ్డి, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, అంజయ్య, పరశురాంరెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాముయాదవ్, ఖలీల్, శైలేందర్, దీనేశ్, ఉస్మాన్, బాబురావు, భాగ్యనంద్, జనార్దన్, అనిల్‌కిశోర్, సతీశ్, అమీనుద్దిన్, బాబుపాటిల్, నర్సింగ్, కాటంరాజు, సత్తయ్య, చంద్రమౌళి, భిక్షపతి, వైశాలి, స్వప్న, నవనీత, రజిని, అనిత, లలిత, లక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

రామంతాపూర్‌లో సీఎం, డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పీర్జాదిగూడలో...

పీర్జాదిగూడ : బీఆర్ఎస్ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశాయి. వరంగల్ జాతీయ రహదారిపై బైటాయించి అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసనలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక స్థానం ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరిచి మహి ళా ప్రజాప్రతినిధులపై చేసిన నీచమైన వాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మల దహనం

రామంతాపూర్ : సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క దిష్టిబొమ్మలకు గురువారం శవయాత్ర నిర్వహించి ప్రధాన రహదారిలో దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రామంతాపూర్ డివిజన్ నాయకులు మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మహిళలపై సీఎం అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. వారి ప్రవర్తన తెలంగాణ మహిళలను అవమానించడమేనన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రసేనారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, కొప్పనర్సింగ్‌రావు, నర్సింహా, శ్రీకాంత్‌గౌడ్, ప్రశాంత్‌గౌడ్, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సాలార్, శ్రీను, ఫయాజ్, టోని, ప్రవీణ్, మహిళా నాయకులు సంధ్య, జానకి, లక్ష్మీబాయి, టీ. లక్ష్మి, మంజుల, స్వప్న, భాగ్య, సబిత పాల్గొన్నారు.

ఉప్పల్‌లో...

ఉప్పల్ : శాసనసభలో మహిళా ఎమ్మెల్యేలపై సీఎం చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఉప్పల్‌లో చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా.. సీఎంఆర్ఎఫ్

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట, జూలై 31 : అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా తోడ్పాటునందిస్తున్నదని, ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, లాల్‌గడి మలక్‌పేట, పొన్నాల్, ఉద్దెమర్రి గ్రామాలకు చెందిన ఏడుగురికి రూ.5 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే తన నివాసంలో అందజేశారు. అదేవిధంగా తూంకుంటకు చెందిన మహేందర్‌రెడ్డికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 60 వేల చెక్కును మున్సిపల్ చైర్మన్ కే రాజేశ్వర్‌రావు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎల్లూభాయిబాబు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆజయలక్ష్మీ, బీఆర్ఎస్ మం డల ప్రధాన కార్యదర్శి సతీశ్‌రెడ్డి, వీరప్రసాద్, సంజీవ, బాబు, బల్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండలంలో మరో ఇద్దరికి..

ఘట్‌కేసర్ : మండలంలోని కొర్రెముల గ్రామానికి ఇరువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆయన నివాసంలో పంపిణీ చేశారు. జి.సత్యనారాయణకు రూ.15 వేలు, సాయిలుకు మంజూరైన రూ.15 వేల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి చర్యలు

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

యూజీడీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఆగస్టు 1 : కాలనీల సమగ్రాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్ రాంరెడ్డినగర్‌లో రూ.10 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కాలనీల ప్రజలు తమవంతు సహకారం అందించాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, వెంకటరమణారెడ్డి, రాంచందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఐక్యరాజ్యసమితి యూత్ కాన్ఫరెన్స్‌కు గురుకుల విద్యార్థిని

మెరల్ మేరబ్

ఘట్‌కేసర్, ఆగస్టు 1: అంకుశాపూరం గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ(ఇబ్రహీంపట్నం)గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని మెరల్ మేరబ్‌కు మలేషియాలోని కౌలాలంపూర్ లో ఈనెల 2నుంచి 5 వరకు జరిగే ఐక్యరాజ్యసమితి యూత్ కాన్ఫరెన్స్‌కు ఆహ్వానం అందింది. ఆ విద్యార్థినిని సీఎం రేవంత్‌రెడ్డి సైతం అభినందించారు. దేశం నుంచి పదిమంది ఎంపిక కాగా అందులో తమ కళాశాల విద్యార్థిని ఉండడం సంతోషకరమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక, అధ్యాపకులు విద్యార్థిని మెరల్ మేరబ్‌ను అభినందించారు.

'నిమ్స్‌పై వచ్చే ఫేక్ కథనాలను నమ్మకండి'

ఖైరతాబాద్, ఆగస్టు 1: నిమ్స్ దవాఖానపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో ఫేక్ కథనాలు వస్తున్నాయని, వాటిని నమ్మవద్దని డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిమ్స్‌లో ఓ రోగి చనిపోయాడని, డెత్ సర్టిఫికెట్ ఇచ్చి పంపామని, తదనంతరం ఆ వ్యక్తి లేచి కూర్చున్నాడంటూ ఓ సామాజిక మద్యమం వేదికగా అసత్యపు కథనాలు వచ్చాయని, ఇవి పూర్తిగా నిరాధారమైన కథనమని తెలిపారు.

హబ్సిగూడ డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన

రామంతాపూర్, ఆగస్టు 1 : హబ్సిగూడ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీశ్ తెలిపారు. గురువారం డివిజన్‌లోని మధురానగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటించారు. మధురానగర్ పార్కును పచ్చదనంగా మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. రామంతాపూర్ ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో కుండీలు ఏర్పాటు చేయాలన్నారు. కామాక్షిపురం, వెంకట్‌రెడ్డి నగర్ డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. కార్యక్రమంలో యూబీడీ ఏఈ నర్సింగ్‌రావు, ఎల్లాచారి, లింగం, అంజిరెడ్డి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ సీఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఉప్పల్, ఆగస్టు 1 : ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డిని గురువారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బోనాల ఉత్సవాలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మేకల హన్మంత రెడ్డి, పిల్లి నాగరాజు, రాజవర్ధన్ గుప్తా, గోనె అర్జున్‌రెడ్డి, రంగా భాస్కర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

నాగారం 17వ వార్డులో మొక్కలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 1 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ 17వ వార్డులో గురువారం ఆయన ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. ఇండ్ల ముందు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పెండింగ్ పనుల పూర్తికి చర్యలు : కార్పొరేటర్

పెండింగ్ పనులపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చిస్తున్న చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, ఆగస్టు 1 : డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. రెడ్డి కాలనీలో పెండింగ్ పనులపై డివిజన్ ఏఈ కీర్తితో కలిసి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. వర్షాలతో రోడ్లపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడాక,లని సూచించారు. సమావేశంలో ఇంజినీరింగ్ అధికారి ప్రశాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ద్వారకా నగర్‌లో కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్,ఆగస్టు 1 : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషలో అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ తెలిపారు. గురువారం ద్వారకానగర్ కల్వర్టు నిర్మాణ పనులకు ఆయన డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 16 లక్షలతో చేపట్టిన కల్వర్టు పనులను త్వరగా పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు లతారాంచంద్రారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, డీఈ చిరంజీవి, నాయకులు శారదాకిషన్‌చారి, హరినాథ్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, సమతయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తా.. : కార్పొరేటర్

సదుల్లానగర్‌లో ఆర్‌సీసీ పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్

మల్కాజిగిరి, ఆగస్టు 1: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. గురువారం సదుల్లానగర్‌లో రూ. 28లక్షలతో చేపట్టనున్న 450 డయా ఆర్‌సీసీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో మౌలాలి కొండపై నుంచి వరద నీరు చేరి కింది కాలనీలు ముంపునకు గురవుతున్నాయన్నారు. పైపులైన్ నిర్మాణాలు పూర్తయితే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇర్షాద్, నిస్సార్, ఇక్బాల్ మహ్మద్, మాధురి, రమణ, లింగారావు, సత్యం, మహేందర్ పాల్గొన్నారు.

'కార్పొరేట్ సెలూన్లకు అనుమతి ఇవ్వొద్దు'

డీసీ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయీబ్రాహ్మణులు

మల్కాజిగిరి, ఆగస్టు 1: కార్పొరేటర్ సెలూన్ల ఏర్పాటుతో కుల వృత్తులు చేసుకుంటున్న వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర వుతాయని అల్వాల్, కంటోన్మెంట్ నాయీ బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అశ్విన్ నాయి అన్నారు. గురువారం కార్పొరేట్ సెలూన్లకు అనుమతి ఇవ్వవద్దని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి పలువురు నాయీ బ్రాహ్మణులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అశ్విన్‌నాయి మాట్లాడుతూ ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రవి, శ్రవణ్, బాలంబి, బ్రహ్మం, ప్రవీణ్‌నాయి, శ్రీనివాస్‌నాయి, నరసింహ నాయి, మల్లికార్జున్‌నాయి, హన్మంతు నాయి తదితరులు పాల్గొన్నారు.

బోర్ మోటర్ అందజేత

మోటర్‌ను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ శేఖర్

ఉప్పల్, ఆగస్టు 1 : నాచారంలోని నల్లపోచమ్మ ఆలయంలో చేతిపంపునకు బదులుగా కొత్త మోటర్ పైపులు వేయించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు జలమండలి అధికారులను కోరారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ శేఖర్ రూ. 35 వేల సొంత డబ్బులతో కొత్త బోరు మోటర్ వైరింగ్, పైపులైన్లు, ట్యాంకర్, నల్లాలను ఏర్పాటు చేయించారు. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులు గురువారం సాయిజెన్ శేఖర్‌ను ఆహ్వానించారు. పూజల అనంతరం బోర్ మోటర్‌ను ప్రారంభించారు. శాలువాతో సాయిజెన్ శేఖర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో టేకులపల్లి రాంచందర్, విఠల్ యాదవ్, భూపాల్‌రెడ్డి, దాసరి కర్ణ, వినయ్, నాగరాజు, బొడ్డు శివ, కట్ట బుచ్చన్న, కుమార్, బాలరాజు, చంద్రశేఖర్, సుధాకర్, నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుతో ఎమ్మార్పీఎస్ సంబురాలు

- ఎస్సీ వర్గీకరణపై హర్షం
- మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం

మల్కాజిగిరి : అల్వాల్ చౌరస్తాలో సంబురాలు జరుపుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మల్కాజిగిరి, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ధ్రువీకరించడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. గురువారం అల్వాల్ చౌరస్తాలో పలువురు నాయకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటం వద్ద సంబురాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో సూర్య కిరణ్, శివకుమార్, ప్రభాకర్, ముత్యాలు, శంకర్, ప్రకాష్, రాజు, ఎల్ శంకర్, దయాకర్, గాయత్రి, బాలమల్లేశ్, సత్యనారాయణ, భగవన్, విష్ణు, బాలి, బాలకృష్ణ, మనోహర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు సంతోషకరం

నేరేడ్‌మెట్ : 30 ఏండ్ల పోరాటానికి న్యాయమైన ముగింపు పలికిన సుప్రీంకోర్టు ధర్మాసనానికి కృతజ్ఞతలని కేశపాక రాంచందర్ మాదిగ అన్నారు. గురువారం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తుది తీర్పు వెలుబడించిన సందర్భంగా నేరేడ్‌మెట్ చౌరస్తాలోని మాదిగ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ నిబద్ధత, ఎంతోమంది మాదిగ అమరవీరుల కల సాకారమైందని అన్నారు. కార్యక్రమంలో బచ్చలికూర స్వామి, సీనియర్ నాయకులు శేఖర్ మాదిగ, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, రాజు, గణేశ్, కృష్ణ, నర్సింహ, వినయ్, శేఖర్, రమేశ్, సురేశ్ రాంచందర్, భాస్కర్, నరేశ్, సాయి, రవి, ప్రేమ్, నవీన్,కనకరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్ చౌరస్తాలో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఘట్‌కేసర్‌లో...

ఘట్‌కేసర్ : ఎస్సీ వర్గీకణపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుకూల తీర్పుతో గురువారం ఘట్‌కేసర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలు సంబురాలు జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మందకృష్ణ మాదిగకు అనుకూల నినాదాలు చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఏ.నాగేశ్, యాదగిరి, మల్లేశ్, రవి, తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో సంబురాలు జరుపుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు

సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం

కీసర : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, శుభపరిణామమని కీసర మండల దళిత, అంబేద్కర్ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని, మంద కృష్ణ మాదిగకు పోరాటానికికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణతో ఎస్సీలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి 2న క్షీరాభిషేకం నిర్వహిస్తామని మండల అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు.

30 ఏండ్ల నిరీక్షణ ఫలించింది..

శామీర్‌పేట : ఎస్సీ వర్గీకరణలో 30 సంవత్సరాల నిరీక్షణ ఫలించిందని ఎమ్మార్పీఎస్ మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడు నల్ల కృష్ణ, మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు అన్నారు. సుప్రీమ్ కోర్టు తీర్పుతో గురువారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ ముఖ్య లక్ష్యాన్ని నేడు చేరుకోవడం గర్వించ తగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఇస్తారి, శిల్ప యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ జహంగీర్, జెర్రిపోతుల నర్సింహా, నవీన్, మాదిగ సేనా రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి విజయ్, పీ. ఎల్లం, సురేశ్, నర్సింహులు, ఇరుమయ్య, సురేశ్, పాల్గొన్నారు.



మూడుచింతలపల్లిలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎట్టకేలకు ఫలితం దక్కింది..

మేడ్చల్ రూరల్ : ఎమ్మార్పీఎస్ ముప్పై ఏండ్ల పోరాటానికి ఫలితం దక్కిందని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎమ్మార్పీఎస్ యువ నాయకుడు భానుచందర్ అన్నాడు. గురువారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరణమన్నారు. మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏబీసీడీ వర్గీకరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సీఎంకు ఎమ్మార్పీఎస్ నాయకుల కృతజ్ఞతలు

మల్లాపూర్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు రాష్ట్రాలకు అధికారాలు ఇస్తూ తీర్పు ఇచ్చినందుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారం బాబు మాదిగ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధి బృందం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

సుప్రీం తీర్పు హర్షణీయం

హర్షం వ్యక్తం చేస్తున్న మాదిగ టీచర్స్ ప్రతినిధులు

ఉప్పల్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై ఉస్మానియా యూనివర్సిటీ మాదిగ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల, తదితర ప్రాంతాలలో స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ సీఎం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్నారు. డాక్టర్ మనోహర్, డాక్టర్ రత్నం, డాక్టర్ జీవన్, డాక్టర్ కిరణ్, డాక్టర్ భాస్కర్ పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

కీసర, ఆగస్టు 1 : తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. కీసర మండలంలోని చీర్యాల్ పల్లె దవాఖానలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలను అందించడం బిడ్డకు మేలని అన్నారు. ఏ సీడీపీఓ ఉదయశ్రీ, డాక్టర్ సుప్రియ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశోద, ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఆశ కార్యకర్త భాగ్యమ్మ, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ, నిర్మల, సరిత పాల్గొన్నారు.

తల్లిపాలే సంపూర్ణ ఆరోగ్యం

మేడ్చల్ కలెక్టరేట్ : పుట్టినపిల్లలకు తల్లిపాలే సంపూర్ణ ఆరోగ్యమని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో తల్లిపాల ప్రాముఖ్యతను చాటే పోస్టర్‌ను అదనపు కలెక్టర్ అవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రఘునాథస్వామి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, జిల్లా అధికారులు

లాల్‌గడి మలక్‌పేటలో..

శామీర్‌పేట : లాల్‌గడి మలక్‌పేటలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించి బాలింతలకు, గర్భిణులకు తల్లిపాల విశిష్టతను వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో..

మేడ్చల్ రూరల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ అంగన్‌వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ హంసరాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform all the concerned that our client is intending to purchase the land admeasuring 200 square yards equivalent to 167.2 Sq.mts. on Open Plot bearing No.140 belonging to **Sri Sudagani Sai Siva Rama Krishna S/o. Sri S.Buchaiah and Kum Thanda Sanjana D/o. Sri T.Prabhakar** in Sy.No. 55 situated at Vampuguda, Kapra, under GHMC, Kapra Circle and Mandal, Medchal-Malkajgiri District, Telangana State. Any person having any claim, right, interest over the said land or having any objection to the proposed sale transaction may lodge such claims, rights or objections in writing with the undersigned within 7 days from today. Our client shall otherwise proceed with the proposed purchase of the said land and register the Sale Deed. Any objections/claims received thereafter will not be considered or be binding on our client.

Sd/- A.S. BHASKAR GIRI
ADVOCATE
Off:P 12-10-406/26, Sitafalmandi,
Secunderabad-500 061
Cell: 9885591842